# ముళ్ళకంప

సి.హెచ్. మధు

**భా**ర్యాభర్తల మనసు ముళ్లకంపలో ఇరుక్కుంది.

"నాకు నాన్నను చూడాలని ఉంది" అంటున్న తన కూతురు వంక నిర్వేదంగా చూసింది సావిత్రి.

"నాకు నాన్న దగ్గరికి పోవాలని ఉంది"– మళ్లీ అన్న కూతురును మందలించలేకపోయింది సావిత్రి.

ఆ కూతురు వయస్సు పది దాటింది. పదకొండు దాటలేదు. శైలజా కాన్వెంట్ స్కూల్‌లో ఐదవ తరగతి ఇంగ్లీషు మీడియం చదువుతూ వుంది. ఎర్రగా చలాకీగా వుంటుంది. సాయంకాల సమయం. నైట్ గౌను వేసుకుంది. ఆనాడు శనివారం. తెల్లారితే ఆదివారం. స్కూల్ బందు ఆ విషయం ఆ చిన్నారికి తెల్సు. అప్పుడు సమయం ఆరు దాటింది. నాల్గు నలుపది నిమిషాలకు పాప కాన్వెంట్‌నుండి వచ్చింది. ఐదు నలుపది నిమిషాలకు పాప తల్లి సావిత్రికూడా స్కూలు నుండి వచ్చింది. సావిత్రి గవర్నమెంటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తుంది. స్కూల్ నుండి రాగానే సావిత్రి చీర మార్చుకుంది. ఇప్పుడు సావిత్రి ఆకుపచ్చ చీరె, అదేరంగు జాకెట్ వేసుకుంది.

సావిత్రి వయస్సు ముప్పది ఐదు దాటదు. కొంచెం చిక్కిపోయింది కానీ అద్భుతమైన అందం సావిత్రిది. కోలముఖం, కొంచెం రింగురింగుల వెంట్రుకలు, కొస తేరిన ముక్కు, వెండిలా మెరుస్తున్న పండ్లు, ఎర్రమందారంలా పెదవులు, చీకట్లో నక్షత్రాల్లా మెరిసే కనులు, మెడలో సన్నటి గొలుసు... నిదానంగా నడుస్తుంది. నిదానంగా మాట్లాడుతుంది. అట్టహాసాలు, ఆడంబరాలు లేని అందం సావిత్రిది. ఒక స్త్రీని వర్ణిస్తున్నపుడు ఇదిచాలు తల్లిలా చెల్లిలా భావన ఏర్పడటానికి...

'నాన్నను చూడాలని వుంది' అనే తన అభిలాషకు తల్లినుండి జవాబు రాకపోయేసరికి బిక్కముకంతో బయటకు వెళ్లిపోయింది పాప.

పాపపేరు సృజన

ఏరిఏరి ఆపేరు పెట్టుకున్నాడు తండ్రి

సృజన ప్రశ్నకు ఏం జవాబు చెప్పాలో తెలియక నీరసంగా కుర్చీలో కూలబడిపోయింది సావిత్రి.

-2-

దిగాలుగా వెళ్లిపోయిన సృజన ఇంటి ముందు దిగాలుగా కూర్చోవటం చూసింది.'నాన్న కావాలని' అంటున్నపుడు ఏమి జవాబు చెప్పాలో సావిత్రికి అర్థం కావటంలేదు. మూడు రోజులనుండి వరుసగా 'నాన్న' గూర్చి ప్రస్తావిస్తున్న సృజనను చూసి సావిత్రి మనసు మనసులో లేదు. మూడు రోజుల క్రితం తను స్కూల్‌నుంచి రాగానే 'నాకు నాన్న కావాలి' అంది మొదటిసారి సృజన. అలాగే షాక్ అయిపోయింది సావిత్రి. బిత్తర చూపులతో సృజన కనులలోకి చూసింది. సృజన కనులు దించుకోలేదు. అమ్మ కనులలోకి సూటిగా చూసింది. సావిత్రి కనులు దించుకొని ఏమీ తెలియనట్లుగా బట్టలు మార్చుకోవడం ప్రారంభించింది.

మళ్ళీ అంది సృజన.

"నాకు నాన్న కావాలి"

కూతురు మాటకు బిత్తరపోయిన సావిత్రి "నాన్న లేడు ఏమీ లేడు నడూవ్" అంటూ బెదిరించింది.

చిన్న పిల్ల. ఏమీ తెలియని పిల్ల. అందుకే అన్నాడు మహాకవి శ్రీశ్రీ పిల్లల గూర్చి

'మెరుపు మెరిస్తే
వానకురిస్తే
ఆకసమున హరివిల్లు విరిస్తే
అవి మాకే అని ఆనందించే
కూనల్లారా!'

తల్లి బెదిరింపుతో ఏడ్పుమొహం పెట్టిన సృజన బయటకు వెళ్లిపోయింది.

ఏదో త్రండి జ్ఞాపకం వచ్చి అందేమోనని సావిత్రి ఆ విషయాన్ని మరచిపోయింది.

కానీ....

మళ్లీ తెల్లవారి – అంటే మరుసటి రోజు స్కూల్ నుండి రాగానే, ఇంటిలోనికి అడుగుపెట్టగానే అంది సృజన "నాకు నాన్న కావాలి".

ఇప్పుడు బిక్కమొహం పెట్టటం సావిత్రి వంతయ్యింది. బిడ్డను చూచి సావిత్రి భయపడి పోయింది. స్కూల్‌నుండి అప్పుడే వచ్చిన సావిత్రి అలాగే కుర్చీలో కూలబడిపోయింది.

తల్లీ కూతుళ్లు ఇద్దరూ స్కూలు కెళతారు వేరు వేరు స్కూల్స్‌కు. కూతురు చదువు కోవటానికి, తల్లి చదువు చెప్పటానికి, కూతురును స్కూలుకు పంపటానికి స్కూలునుండి తీసుకురావటానికి అంటే సావిత్రి లేని సమయంలో చూసుకోవటానికి 'గంగమ్మ' ఉంది. గంగమ్మ ఎవరో కాదు సావిత్రి పెద్దమ్మ. అంటే తల్లి స్వంత అక్క. ఆమెకు ఎవరూ లేరు. అందరున్నా ఎవరు లేని బాపతు ఆమె. గంగమ్మకు ఇద్దరు కొడుకులున్నారు. గంగమ్మ భర్త పది సంవత్సరముల క్రితం చనిపోయాడు. ఇద్దరు కొడుకులకి పెళ్ళిళ్ళు అయ్యాయి. పిల్లలు కూడా! పెళ్లిళ్లు అయ్యేవరకూ, పిల్లలు పుట్టేవరకూ గంగమ్మకు ఫరవాలేదు. ఆ యింట్లో తల్లిగా కాకున్నా 'పనిమనిషి' లాగా బ్రతికింది. ఇద్దరు కొడుకులు వేరుపడగానే తల్లి విషయంలో చిచ్చు మొదలయ్యింది. 'మాదగ్గర వద్దు మాదగ్గర ఒద్దు', 'తలామూడు నెలలు' 'నాకు తీరదు' 'అవకాశం లేదు' తల్లి బ్రతుకు చిల్లర బ్రతుకయ్యింది. ఈ వ్యవస్థలో కొడుకులంటే మాటలా? - బ్రతికున్నపుడు నరకంచూపిస్తారు. చనిపోయిన తర్వాత స్వర్గానికి పొమ్మని తద్దినాలు పెడతారు.

ఇది గంగమ్మ కథ కాదు 'ముళ్లకంప' కథ పేరు. గంగమ్మను వదిలేద్దాం! కొడుకుల్లా కాదు గంగమ్మ మనకు తల్లే, ప్రాణం పోసే తల్లి 'గంగమ్మ' కథే వ్రాద్దాం ఇంకోసారి.

సావిత్రికి పెద్దమ్మ గంగమ్మంటే ప్రాణం. తల్లి అక్కగా! - 'గంగమ్మ' పరిస్థితి చూచిన సావిత్రి తనకు అసరాగా ఉంటుందని టీచరుగా పనిచేసే తాను కూతురు స్కూలు విషయాలు చూడటం సాధ్యంకాదని ఇంటికి తెచ్చి పెట్టుకుంది. అలా సృజన గంగమ్మకు బాగా దగ్గర కూడా అయ్యింది.

-3-

బిక్కమొహంతో కుర్చీలో కూలబడిన సావిత్రి అలాగే నీరసంగా కూర్చుంది. కూతురు సృజన తల్లినుండి సమాధానం రాలేదని బయటకు వెళ్ళిపోయింది.

ఇదేంబాధ! తల పట్టుకుంది సావిత్రి. సరే మర్చి పోతుందిలే అనుకొని లేచి ముఖం కడుక్కొని టీ పెట్టుకుంది. చీకటి పడింది. గది కొంచెం చీకటి పడగానే లైటు వేసింది. సృజనకు ఎలాగైనా నాన్నను మరిపించాలి. బెదిరించి - అదిరించి అనుకుంది.

కుర్చీలో టీ త్రాగుతూ కూర్చుంది సావిత్రి.

అంతవరకు బయట ఆడుకున్న సృజన కొంచెం చీకటి పడగానే లోనికొచ్చింది. సృజన బయట ఆడుతున్నపుడల్లా జాగ్రత్త కొరకు గంగమ్మ బయటే కూర్చుంటుంది. గంగమ్మకూడా లోనికొచ్చింది.

టీ త్రాగుతూ టీవీ చూస్తూ కూర్చున్న సావిత్రివద్దకు వచ్చిన సృజన "అమ్మా నాకు నాన్న కావాలి" మళ్లీ అంది.

సృజన మాటతో కోపం వచ్చిన సావిత్రి సృజన చెంప చెళ్లుమనిపించింది. "వాడో నాన్న. నీకు నాన్న కావాలి" అంది.

బిత్తరపోయిన సృజన ఏడుపు లంకించు కుంది పది సంవత్సరాల పాప.

గంగమ్మ సృజనను దగ్గరగాలాక్కొని గుండెలకు అద్దుకొని "ఎందుకుకొట్టావే దీన్ని" అంది.


సృజన ఏడుస్తూనేవుంది. ఏడుపులో కూడా "నాకు నాన్న కావాలి" అంటూనే వుంది.

- 4 -

సావిత్రి, సృజన, గంగమ్మ రాత్రి భోజనం చేసి పడుకున్నారు. తర్వాత నిద్రలో సృజన కలవరింతలు చూసి సావిత్రి గాబరా పడిపోయింది. దీనికి నాన్న మీద ఫికరు తగిలిందేమిటీ? - ఇది అనుకోని కథ ఏమిటీ? - దీన్ని ఎట్లా పరిష్కరించు కోవాలి? - చిన్న పిల్లలు ఇలా ఫికరు పడటం సరియైనదికాదు. జ్వరం రావచ్చు. మానసికంగా దెబ్బతగులొచ్చు. దీనికి ఏమి తక్కువ చేశానని... నాన్న గుర్తుకొస్తున్నాడు. ఒక సంవత్సరంగా చూడని నాన్న ఎలా...ఎలా... సావిత్రికి అంతుపట్టటం లేదు నిద్రపట్టటంలేదు.

సృజన నాన్న అంటే సావిత్రి భర్త దూరంగా లేడు. ఈ పట్టణంలోనే వున్నాడు కానీ సావిత్రికి దూరమే! అదే పట్టణంలో వున్నాడు కానీ సావిత్రికి దూరమే! వారి మధ్య దూరం పెరిగింది. దూరమయ్యారు. దూరంగా వుంటున్నారు. 'విడాకుల' లాంటివి ఏమీ లేవుగానీ దూరంగా వుంటున్నారు. 'విడాకుల' అవసరం ఎప్పుడొస్తుంది? - ఇద్దరిలో ఒకరు మళ్లీ పెళ్లి చేసుకోవాలనుకొన్నపుడు!? - ఆ పరిస్థితి ఇద్దరికీ ఈ కథ వ్రాస్తున్న సమయం వరకు లేదు. భర్త అవసరంలేదని, భర్తకు దూరంగా వుండాలని సావిత్రి భావించింది. భార్య అలా భావిస్తున్నపుడు బ్రతిమిలాడటమెందుకూ? - అనుకోవడం భర్త. ఎన్నటికైనా భార్య తనను పిలుస్తుందని భర్త ఆశ. ఆశే కాదు నమ్మకం. ఆ నమ్మకానికి కారణమొక్కటే తరతరాల సంప్రదాయం భర్త లేకుండా ఒక స్త్రీ ఎలా బ్రతుకుతుంది? ఈ సమాజంలో ఓ స్త్రీ... అదీ పది సంవత్సరాల పాపతో... ఒంటరిగా... ఇదే సావిత్రి భర్త అంచనా.... ఒక రకంగా ఇది మగవాడి అహంకారం.

సృజన నాన్న అంటే సావిత్రి భర్త పేరు రత్నాకర్. రత్నాకర్ అదే పట్టణంలో P.W.D. (R & B) ఆఫీసులో పని చేస్తున్నాడు. కరీంనగర్‌కు ఐదు మైళ్లదూరంలోవున్న మొగిలిపల్లి వారి స్వంత గ్రామం. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. వారికి ఆ వూరిలో బీడీకార్ఖానా వుంది. బీడీ కార్ఖానా పైనే వారి ఆధారం. తల్లిదండ్రులది చాలా బీదకుటుంబం. రత్నాకర్ అంటే తల్లిదండ్రులకు విపరీతమైన ప్రేమ ఒక్కడే కొడుకు ఆలస్యంగా అయిన సంతానం. రత్నాకర్ వయస్సు ఇరువది ఐదు కాగానే తండ్రి వయస్సు అరువది దాటింది. బీదవాళ్లయినా కొడుకును కరీంనగర్ పంపించి ఇంజనీరింగ్ చదివించారు. ఉద్యోగం దొరకగానే పెళ్ళి సంబంధాలు చూచారు. తల్లి తండ్రులకు రత్నాకర్‌కు మొదటి నుండి అనుబంధాలున్నా సంబంధాలు బాగులేవు. దానికి కారణాలు కరెక్ట్‌గా చెప్పటం కష్టంగానీ - తల్లిదండ్రులు పాత సాంప్రదాయం వ్యక్తులు. కొడుకు కొత్త సంస్కృతికి అలవాటు పడిన వాడు. తండ్రి నిజాయితీగా బ్రతకాలనే సంకల్పం గలవాడు. కొడుకు ఏదో బ్రతికితే చాలు మంచిగా బ్రతికితే చాలు అనుకోవటం కాదు, బాగా బాగా బ్రతకాలి, సంపాదించాలి అనే తత్వం. కష్టపడి సంపాదించాలని తండ్రి భావిస్తే ఏదో విధంగా



సంపాదించాలి. సంపాదిస్తే చాలు నోటు మీద కష్టపడిన నోటు అని ప్రత్యేకంగా వుంటుందా అనేరకం.

తండ్రి కొడుకులు ఒకరు తూర్పు ఒకరు పడమర అనేలా తయారయ్యారు.

కొడుకుకు ఉద్యోగం దొరకగానే పెళ్ళి చేయాలని సంబంధాలు చూడటం ప్రారంభించాడు. అక్కడా ఇద్దరికీ తగువే. 'వరకట్నం' అవసరం లేదని తండ్రి అంటే 'వరకట్నం' లేకుండా పెళ్లి చేసుకోవటమేమిటి నేను అలా చేసుకోను అనేవాడు. వీడికి పైస పిచ్చి తలకెక్కింది అనుకున్నాడు తండ్రి. వాడి ఇష్టప్రకారం 'సావిత్రి' రెండులక్షల కట్నంతో కోడలయింది.

రత్నాకర్ ఉద్యోగం కరీంనగర్‌లోనే దొరికింది. వరకట్నమే కాకుండా 'సావిత్రి'ని చేసుకోవటానికి రత్నాకర్‌కు మరో కారణముంది. సావిత్రి కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూ వుంది. 'సావిత్రి' చాలా అందంగా వుంటుంది. తెలివైన అమ్మాయిగా పేరుంది. 'సావిత్రి' అంతరంగంలో 'రత్నాకర్'ను చేసుకోవటం యిష్టం లేదు. కట్నం కొరకు పట్టుపట్టటం, తనకు ఉద్యోగం ఉందని అంగీకరించటం ఆమెకు నచ్చలేదు. తన అందం చూడటం లేదు మనసు చూడటం లేదు. తెలివి చూడటం లేదు. ఇప్పుడు సమాజంలో ఇవి అవసరం లేదేమో! అనుకుంది సావిత్రి. అంతరంగంలో ఏదో మూల ఇష్టంలేకున్నా - అంగీకరించటానికి వేరే కారణముంది ఒత్తిడి కూడా ఉంది. 'ఇంతకంటే మంచి భర్త దొరకడు. ప్రభుత్వ ఉద్యోగం వుంది. ఇంజనీరింగ్ చదివాడు. ఉద్యోగం కూడా పై పై ఆదాయమున్న ఉద్యోగం ఇంతకంటే ఏం కావాలి' అనే ఒత్తిడి సావిత్రిపైన పెరిగింది. ఇవి చాలా మగవాడికి? - అనుకుంది సావిత్రి. భర్తను ఎన్నుకోవటానికి ఇవి గీటురాయా? - ప్రశ్నించుకుంది కానీ జవాబు ఎవరు చెపుతారు? - బయటకు అనలేదు తన మనసులోని భావాలు పైకి చెప్పినా ఎవరూ అంగీకరించరు. అంగీకరించినా, అంగీకరించకపోయినా - పర్వాలేదు. తాను మాత్రమే ఆ దారిలో వెళ్ళాలనుకుంటే తిరగబడాల్సిందే! - అంత ధైర్యం సావిత్రికిలేదు.

- 5 -

సావిత్రికి రత్నాకర్‌కు పెళ్లి జరిగిపోయింది రత్నాకర్ పట్టుపట్టి పోట్లాడి, అత్తగారిచ్చిన వరకట్నం రెండులక్షలను తన పేరుతో బ్యాంకులో ఫిక్స్‌డ్ చేయించుకున్నాడు. ఖర్చుఅంతా తల్లిదండ్రులే భరించారు. ఇక్కడకూడా రత్నాకర్ ధోరణి అసహ్యించుకుంది సావిత్రి.

- 6 -

పెళ్లి అయిన నెలరోజులు తర్వాత కరీంనగర్‌లో ఇల్లు చూడటం మొదలు పెట్టాడు రత్నాకర్. అప్పటి వరకు ప్రతిదినం భార్య భర్తలు వారి వూరునుండి కరీంనగర్‌కు హోండా బండి మీద వెళ్ళేవారు. సాయంత్రం సావిత్రి బస్సులో వచ్చేది, రత్నాకర్ ఏ రాత్రికో వచ్చేవాడు. కరీంనగర్‌కు వాళ్లవూరు ఐదు కిలోమీటర్లు మాత్రమే. ఊరులో వారికి లంకంత ఇల్లుంది. ఐదు రూమ్‌లు పెద్దహాలు. పెద్ద అరుగు ఇల్లుకేం తక్కువలేదు పాతకాలం ఇల్లు.

"కరీంనగర్‌లో ఇల్లు ఎందుకూ?" అంది సావిత్రి.

"అటూ ఇటూ తిరగట మెందుకూ? అన్నాడు రత్నాకర్

భర్త మనసు అర్థం కాలేదు సావిత్రికి వారించింది, వాదించింది, పోట్లాడింది.

"ఒక్క కొడుకువు. మామయ్యకు అరువది దాటింది అత్తమ్మకు యాబది దాటింది. ఇప్పుడు వారికి మనం తోడుగా వుండాలి. ఇప్పుడు వారు పనిచేయటమేమిటీ? - మనం పనిచేస్తున్నాం. సంపాదిస్తున్నాం. వారిని కూర్చోపెట్టి హాయిగా వుంచటం మనధర్మం" అంది.

రత్నాకర్ వింటేగా?!-

కరీంనగర్‌లో ఇల్లు చూశాడు. "నీవు వస్తావా రావా రాకపోతే నీ అత్తను పట్టుకొని వుండు" అన్నాడు.

ఏం చేయాలో అర్థంగాక భర్తను వెంబడించింది.

- 7 -

తమను విడిచి వెళ్లిపోవటం తల్లి తండ్రులకు షాక్ కల్గించింది. "ఇలా వెళ్ళిపోతున్నాడేమిటీ వీడు" అంది తల్లి. "ఇప్పటి కొడుకులు అంతేలే" అన్నాడు నిర్లిప్తంగా తండ్రి.

"నాకు పోవాలని లేదత్తమ్మా" అంది సావిత్రి. అత్త ఏడ్చింది సావిత్రి ఏడ్చింది.

ఆ వూరు కూడా ఆశ్చర్యంగా చూచినా 'ఇప్పటి కొడుకులంతే' సర్దుకుంది.

- 8 -

సావిత్రికి రత్నాకర్ మీద ఎందుకో ఏవగింపు మొదలయ్యింది. వేరే కాపురం పెట్టగానే త్రాగి రావటం, ఇంట్లోకి బాటిల్స్ తెచ్చుకోవటం, జేబులో కట్టలు కట్టలు నోట్లు కనిపించటం, అవి తెచ్చి బీరువాలో సర్దటం -

కొన్ని నెలలు ఈ రెండు విషయాలలో ఘర్షణలు జరిగాయి. త్రాగి రావటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపింది సావిత్రి. "నేను మగోన్ని నాయిష్టం" అనేశాడు. లంచాలు తీసుకోవటం పట్ల కూడా అభ్యంతరం తెలిపింది సావిత్రి. "నాయిష్టం...డబ్బు అది... సంపాదించాలి... లోకమంతా ఇంతే... సత్యవ్రతం నెగ్గదు" అనేశాడు.

ఘర్షణలు తీవ్ర స్థాయికి వచ్చాయి. అప్పుడే సావిత్రి గర్భవతి అయ్యింది. సంవత్సరం సెలవుపెట్టి తల్లి వారింటికి వెళ్ళిపోయింది.

- 9 -

సావిత్రికి భర్త వైఖరి ఏమాత్రం నచ్చలేదు. వేరే కాపురం పెట్టిన తర్వాత ఒక్కసారి కూడా తల్లి తండ్రులను చూడటానికి వెళ్లలేదు. డబ్బుకూడా పంపలేదు. ఓ ఫోన్ లేదు వర్తమానం లేదు. తాను గర్భవతి అయ్యానని కూడా కబురు పంపలేదు. కిరాతకుడు అనుకుంది.

సావిత్రి తల్లిగారింటికి వెళ్తున్నపుడు భర్తకు తెలియకుండా అత్తామామల దగ్గరికి వెళ్లింది తాను గర్భవతినని చెప్పింది. ఓ పది రోజులుంది. ఓ సెల్‌ఫోన్ కొని మామ కిచ్చి తన నెంబరు చెప్పింది కావాలనే కొడుకు ఫోన్ నెంబర్ చెప్పలేదు.

- 10 -

సృజన పుట్టిన తర్వాత సంవత్సరం వరకు తల్లిగారింట్లోనే వుంది సావిత్రి. తల్లిగారింట్లో అంత కాలం వుండటం యిష్టంలేదు కానీ - భర్త దగ్గరకు రావటంకూడా ఆమెకు




శ్రీ సాధన సాహితీవేదిక "నెలనెలా వెన్నెల" పక్షాన కప్పగంతుల మధుసూదన్, ఓరుగంటి మల్లిక్, ఎం.వి. కృష్ణారెడ్డి తదితరులచే గౌరవ పురస్కారాలు అందుకున్న కవులు కె.వి. రమణారెడ్డి, ప్రత్తిపాటి పర్వతాచార్యులు, కె.బి. దేవిడ్‌లివింగ్‌స్టన్

ఇష్టంలేదు.

ఓ ఏడాది తర్వాత భర్తను అడిగి ఒప్పించింది తాను అత్తామామల దగ్గర వుండటానికి. అక్కడైతే అత్తామామలు సృజనను చూచుకుంటారు తాను ఉద్యోగంలోకి వెళ్ళవచ్చని -

ఇది బాగుందనుకున్నాడు రత్నాకర్ ఆదాయానికి నష్టంలేదు శరీరానికి కష్టంలేదు.

ఓ నాల్గు సంవత్సరాలు సావిత్రి అత్తామామల దగ్గరుంది. ఉద్యోగం చేయటానికి కరీంనగర్ బస్సులో వెళ్ళి బస్సులో వచ్చేది. సృజనను అత్తామామ చూచుకునేవారు. భర్త శనివారం రాత్రి వచ్చేవాడు సోమవారం ఉదయం వెళ్ళేవాడు. తల్లితండ్రులు - కొడుకు అంతే పరాయివాళ్లలా... ఆప్యాయతలు లేవు, మమతలు లేవు తల్లిదండ్రులకు కొడుకంటే ప్రేమే. ఏమి చేయగలరు? వాడు మాట్లాడనపుడు.

**- 11 -**

సృజన ఐదో ఏట పడగానే, పాపను స్కూల్లో చేర్చాలని భార్యను కరీంనగర్‌కు తీసుకెళ్లాడు రత్నాకర్. అత్తామామలను విడిచి వెళ్లటం సావిత్రికి ఇష్టం లేదు. భర్తతో ఈ విషయంలో ఘర్షణ పడింది. 'పెద్దమనుషులు.. అత్తామామలు... వారికి ఎవరున్నారు. ఇక్కడే వుందాం, ఇక్కడే స్కూల్‌లో చేర్పిద్దాం. వారిని చూడటం మన బాధ్యత" అంది, ఘర్షణ పడింది. ఓ దెబ్బపడింది. సావిత్రి మాట సాగలేదు.

కరీంనగర్ కెళ్లగానే పాపను స్కూల్‌లో చేర్పించారు. ఇద్దరూ ఉద్యోగాలకు వెళతారు కనుక పాపను చూచుకోవటానికి ఒక ఆయాను పెట్టుకున్నారు.

అంతా బాగానేవుంది కానీ సావిత్రికి ఆయన వైఖరి నచ్చలేదు. అదే త్రాగుడు. అదే దొడ్డిదారి సంపాదన.

ఘర్షణలు అపుడపుడు జరిగేవి. మొదటి ఘర్షణ అత్తామామల దగ్గర సావిత్రివున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఆమె వేతనం గూర్చి.

"వేతనం ఏమైంది" అడిగాడు రత్నాకర్.

"అక్కడవున్నాను కాబట్టి మామయ్య కిచ్చాను"

"ఎలా ఇచ్చావు? ఎందుకిచ్చావు? వాళ్లెవరూ?

స్వంత తల్లిదండ్రుల గూర్చి భర్త అలా మాట్లాడటం సావిత్రికి అస్సలు నచ్చలేదు. పైగా అసహ్యమేసింది.

ఈ ఘర్షణ జరిగిన రెండురోజుల తర్వాత తండ్రి దగ్గరికి వెళ్ళి "కోడలు జీతం నీవు ఎందుకు తీసుకున్నావ్?" అంటూ నాల్గు లక్షలు తెచ్చుకున్నాడు. వీడి గుణం తల్లిదండ్రులకు తెల్సు కనుక భద్రంగా దాచి పెట్టారు. అడుగగానే యిచ్చేసారు.

సావిత్రికి ఇంకా అసహ్యమేసింది. భర్త అంటే సావిత్రికి అసహ్యం పెరుగుతూ పోయింది. లంచం అవినీతి డబ్బులతో కరీంనగర్‌లో మూడు ప్లాట్లు కొన్నాడు.

ఇవేవీ ఆమె చూడలేదు. నాలుగు సంవత్సరాలు ఎంతో బాధతో కల్సివుంది. సృజన తొమ్మిదో ఏట వేరే ఇల్లు చూచుకుంది. మకాం మార్చింది. గంగమ్మను తోడుగా తెచ్చుకుంది. భర్తతో కలిసి ఉండటం సావిత్రికి ఇష్టం లేదు.

భర్త రత్నాకర్ షాక్ తిన్నాడు. వాదించాడు బ్రతిమలాడాడు. "నీ అవినీతి డబ్బు వద్దు నీ త్రాగుడువద్దు నీతో జీవితమొద్దు" అనేసింది.

తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి చెప్పాడు. వీడి గుణం వాళ్లకు తెల్సు. అయినా కోడలు దగ్గరికి వచ్చి బ్రతిమలాడారు. "ఆయన గుణం నాకేమి నచ్చలేదు మామయ్యా, కన్నకొడుకు మిమ్ములను చూడడు. ఆయన బాధ్యత కాదా? - త్రాగటం, లంచాలు తీసుకోవటం నేను జీర్ణించుకోలేకపోతున్నాను మామయ్యా" అనేసింది.

వాళ్లేమీ అనలేకపోయారు.

"నేను విడాకులివ్వను. మిమ్ముల ఇక్కడికి తీసుకొచ్చి పెంచుతాను. ఆయన ఇంకో ఆమెను చేసుకొంటే నేను అభ్యంతరం చెప్పను" అంది.

ఇదంతా బాగానే వుంది కానీ ఈ మధ్య కాలంలో ఈ నాల్గు సంవత్సరాలలో సృజన తండ్రికి బాగా చనువయ్యింది. ఎత్తుకునేవాడు, ఆడించేవాడు, నిద్రపుచ్చేవాడు కథలు చెప్పేవాడు.

ఆ చనువే ఇపుడు 'సమస్య' అయ్యింది.

మమ్మి - డాడీ కొట్లాటను సంవత్సరం క్రింద మౌనంగా చూచింది కానీ ఇప్పుడా చిన్న పిల్లకు తండ్రి జ్ఞాపకమొస్తున్నాడు. తండ్రి ప్రేమ జ్ఞాపకమొస్తూవుంది.

నిజానికి సృజనకు తల్లిదండ్రుల కంటే తాతయ్యా నానమ్మ అంటే చాలా ప్రేమ. పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు వారి చేతులలో పెరిగింది. వారితో ఆడింది. వారి ఒడిలోపడుకుంది. వారి ప్రేమతో పెరిగింది.

వారిని మర్చిపోలేకపోయింది కానీ అమ్మా

## 'స్వాప్నిక జగతి!'

సి. ఆర్. యల్లాప్రగడ

గాఢ నిద్రలో కల
ఆ కలలో వింత ప్రపంచం
ఆ ప్రపంచంలో నెలకు మూడు వానలు
హరిత వనాలు - అకలుషిత వాతావరణం
పుష్కలమైన పాడిపంటలు
ఆకలి కేకలు వినపడవు
హత్యలు - ఆత్మహత్యలు అసలు లేవు
మానభంగాల మాటేలేదు
దోపిడీలు దొంగతనాలు జరుగవు
యాసిడ్ దాడులు ఎలాగో తెలియదు
పొడవటానికి కత్తులు దొరకవు
అర్ధరాత్రి నిర్భయంగా అబలలు ఒంటరిగా తిరుగగలరు
రక్షక భట వ్యవస్థ నామమాత్రం
రాజకీయ పార్టీలు లేవు
రంగులు మార్చటం లేదు
ఎన్నికలు నామమాత్రం - పోలింగు నూరుశాతం
మిలటరీ కూటములు లేవు - అణ్వస్త్రాల ఆచూకీ లేదు
దేశాల మధ్య సరిహద్దు వివాదాలెక్కడా లేవు
ఉగ్రవాదం, చొరబాట్ల జాడల్లేవు
కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలు లేవు
కల చెదిరింది
త్రుళ్ళిపడి లేచా!
ఏవో పెద్ద కేకలు - జంట హత్యలు
పోలీసు వాహనాల హోరు.........
ఇదే 'స్వాప్నిక జగతి'

- నాన్నల ప్రేమలో కొంత మర్చిపోయింది. అయినా వారం రోజుల కొకసారి సృజన అడిగేది తాతపోతానని! తండ్రి వూరుకు తీసుకెళ్లి ఆదివారం ఉదయం వుంచి సాయంకాలం తెచ్చుకునేవాడు.

తల్లిదండ్రులు వేరు వేరుగా వుండటంతో ఆమెకు అదీ కరువయ్యింది. సంవత్సరం నుండి తాతయ్యను నానమ్మను చూడలేదు. తండ్రిని చూడలేదు. తండ్రిమీద ధ్యాస పెరిగింది.

**- 12 -**

సావిత్రి చాలా విశాల దృష్టిగలది. బిడ్డ రాత్రిపూట లేచి 'నాన్నా నాన్న' అనటంతో ఇక బాగలేదనుకుంది. పిల్ల బెంగపడితే కష్టమే అనుకుంది. సరానరి తెల్లవారి లేచి సృజనను తీసుకొని ఆటోలో భర్తవున్న ఇంటికి వెళ్లింది. సరాసరి లోనికెళ్లి "సృజన నాన్నా నాన్న అంటుంది" అనేసి అక్కడే వదిలి వచ్చేసింది.

బయటకు వచ్చి ఆటోలో వెక్కి వెక్కి ఏడ్చింది ఏం చేయగలదు?

**- 13 -**

రెండు రోజులున్న సృజన తండ్రితో "నాకు అమ్మకావాలంది"

ఆశ్చర్యపోలేదు రత్నాకర్. ఎన్ని రోజులు వుంచుకోగలడు? - తల్లి లేకుండా చిన్న పిల్ల... వుంచుకోవాలని ఆయనకు వుంది. సాధ్యంకాదు. ఆఫీసుకు వెళ్లకుండా వుంటున్నాడు. ఆచరణ సాధ్యం కాదు అనుకున్నాడు. "పద పంపిస్తాను" అంటూ తన బండి మీద కూర్చోపెట్టుకుని తీసుకొచ్చాడు.

ఐదు గంటల సమయం. కరీంనగర్‌లో ఓమూలకు రత్నాకర్ వుంటే మరో మూలకు సావిత్రి వుంది. మధ్యన రెండు కిలో మీటర్లు వుంటుంది. కావాలనే దూరం తీసుకుంది సావిత్రి.

రాగా బండి వెనుకనున్న సృజన

"డాడీ మీరు అమ్మా కల్సివుండరా?" అనేసింది సృజన.

ఏమి చెప్పాలో రత్నాకర్‌కు అర్థంకాలేదు.

సృజనను తెచ్చి సావిత్రి ముందు నిలబెట్టి "అమ్మా దగ్గరకు వెళతానంది తెచ్చాను"

సృజనను ఎత్తుకొని గుండెలకు అద్దుకుంది సావిత్రి

"మీరు కల్సివుండరా" అడిగింది.

"సాధ్యమయ్యే పని కాదు" ఖచ్చితంగా కఠినంగా చెప్పింది సావిత్రి.

బయటకు వచ్చాడు రత్నాకర్

రత్నాకర్ వెళ్లిపోగానే గంగమ్మ అంది. "ఎందుకే పట్టుదల మగనితో దూరం వుండటం బాగులేదమ్మా" అంది.

"నీకు తెలియదు పెద్దమ్మా! ఆయనతో కల్సివుండం నాకు సాధ్యంకాదు. తల్లిదండ్రులను ముసలితనంలో పెంచనివాడు ఓ కొడుకా? - లంచాలు తీసుకునేవాడు ఓ మగాడా? రాత్రి అంతా తాగ్రేవాడు ఓ మగాడా?" అంది.

గంగమ్మ దగ్గర జవాబులేదు.

సృజన వింది ఆ చిన్న బుర్రకు జవాబు దొరకలేదు.

**- 14 -**

రెండు రోజులు దాటింది. ఈ రెండు రోజులు కూడా సృజన అదో లోకంలో వున్నట్టుగా వుంది. నవ్వులేదు, ఆట లేదు. స్కూలు కెళ్లింది, ముభావంగా వుంది.

మూడో రోజు గంగమ్మ సృజనను స్కూల్‌లో దింపివచ్చింది. ప్రతి దినం జరిగే పనే! గంగమ్మ ఉదయం సృజనను స్కూలులో దించి వస్తుంది. టిఫిన్ బాక్స్ ఇస్తారు సాయంకాలం నాలుగు గంటలకు గంగమ్మ వెళ్లి సృజనను తెస్తుంది.

అనాడు ఎప్పటిలాగా వెళ్లింది. సృజన లేదు. అటూ ఇటూ అంతా వెదికింది. ఎక్కడా లేదు. క్లాసు టీచరను అడిగింది, సిబ్బంది నడిగింది. లంచ్ టైం నుండి లేదన్నారు. బుక్స్ బ్యాగ్ లేదు. టిఫిన్ బాక్స్ లేదు. గంగమ్మకు ఏమి చేయాలో అర్థంకాలేదు. సావిత్రికి ఫోన్ చేసింది. తన స్కూల్‌నుండి వస్తూ దారిలో వున్న సావిత్రికి గుండె ఆగినంత పని అయ్యింది. సావిత్రి సృజన స్కూలు కొచ్చింది. సావిత్రి, గంగమ్మ అంతా వెదికారు ఎక్కడా లేదు.

సావిత్రి భర్త రత్నాకర్‌కు ఫోన్ చేసింది.

"నేను తీసుకెళ్లలేదు నా దగ్గరకు రాలేదు" అన్నాడు.అనటమే కాదు అతను పరుగు పరుగున స్కూలు కొచ్చాడు.

ఏమీ చేయాలో ఎవ్వరికీ అర్థం కాలేదు.

చుట్టూ వెదికారు అక్కడ ఇక్కడా వెదికారు పది సంవత్సరాల పాప,చిన్న పిల్ల ఎక్కడికి పోతుంది?

బ్యాగులేదు, బుట్టలేదు. వెదుకగా వెదుకగా సావిత్రికి ఎవరో చెప్పారు. బస్ స్టాండ్‌లో కనిపించిందని-

సావిత్రి వెళ్లి బస్ స్టాండ్ అంతా వెదికింది. లేదు ఎందుకో ఆమెకు అనుమానం వచ్చి మామయ్యకు ఫోన్ చేసింది.

"ఇప్పుడే వచ్చిందమ్మా! ఒక్కతే బస్సు ఎక్కి వచ్చిందట నేను తీసుకొచ్చి రేపు దింపుతానమ్మా" అన్నాడు.

"వద్దు నేను వెళ్లను ఇక్కడే వుంటాను" అనటం సావిత్రికి వినిపించింది.

**- 15 -**

వెంటనే సావిత్రి బస్సు ఎక్కి మొగిలిపల్లి వెళ్లింది. బస్సులో కూర్చున్న తర్వాత భర్త రత్నాకర్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. అనవసరంగా అతను వెదకటం ఎందుకని - ?

సావిత్రి మొగలిపల్లి వెళ్లి అత్తవారింటి కెళ్లింది అప్పుడే రత్నాకర్ కూడా బండిపైన వచ్చాడు.

ఇద్దరూ ఒకేసారి లోనికి అడుగుపెట్టారు.

వీరిని చూడగానే సృజన అరిచినట్టుగా చెప్పి నానమ్మను కౌగలించుకుంది

"నేను రాను ఇక్కడే వుంటాను తాతయ్య దగ్గరే వుంటాను" అంటూ కౌగలించుకుంది.

"ఎందుకే ఏమైంది నీకు?" కొంచెం కోపంతో అంది సావిత్రి. ఆమెకు విసుగ్గాఉంది. వెదికిన కోపం వుంది.

"ఇక్కడే వుంటాను. ఇక్కడ తాతయ్య నానమ్మ ఇద్దరుంటారు" అంది.

రత్నాకర్ సావిత్రిలు కూతురు మాటకు షాక్ తిన్నారు. నోట మాట రాలేదు. సావిత్రి కరీంనగర్ వెళ్లటానికి బయటకు వచ్చింది. ఆమెకు ఏమీ అర్థంకావటం లేదు. వెక్కివెక్కి ఏడ్వటం తప్ప - తాను ముళ్లకంపలో ఇరుక్కుంది.

- నైతిక విలువలు లేని భర్తతో వుండలేదు. - కూతురును విడిచి వుండలేదు.

